# ఎవరికెవరు?

వాలి హిరణ్మయీదేవి




"ఇప్పుడెలా ఉందమ్మా నాన్నగారికి?" అంటూ ఆదుర్దాగా వచ్చింది వనజ. కూతుర్ని చూడగానే ఒక్కసారిగా పార్వతమ్మ కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి.

"ఇంకా ఇంటెన్సివ్ కేర్‌లోనే ఉంచారు" దుఃఖంతో పూడుకుపోయిన గొంతు పెగుల్చుకొని చెప్పింది పార్వతమ్మ.

"రెండోసారి రావడం కదా అందుకే ఈరాత్రి గడిస్తే గాని ఏమీ చెప్పలేమంటున్నారు" పార్వతమ్మ రెండో కోడలయిన శ్యామల, తన ఉనికిని గుర్తుచేస్తూ.

"నువ్వెప్పుడొచ్చావ్ వదినా" అడిగింది వనజ. తనకన్నా ముందుగా వనజ అక్కడికి రావడం మనసులో కష్టం కలిగించినా.

"నిన్న టెలిగ్రాం రాగానే పెద్దాడ్ని తోడిచ్చి నన్ను ఎకాయెకిని బండెక్కించారు మీ అన్నయ్య. రెండోవాడికి జ్వరం, అయినామరి రాక తప్పదుగా" అందామె తనెంతో త్యాగం చేసినట్లుగా.

"నేనూ టెలిగ్రాం అందగానే బయల్దేరాలనుకున్నాను. కానీ మాఅత్తగారు కాలుజారి పడటంతో అత్తగార్ని తీసుకుని హాస్పిటల్‌కి వెళ్ళాల్సి వచ్చింది" అంది వనజ.

ఇంతలో బిలబిలాడుతూ పార్వతమ్మ పెద్ద కొడుకు శేఖర్, కోడలు జయంతి, మనవడు చిన్నా వచ్చారు. వారిని చూడగానే ఆనందోద్వేగాలతో కళ్ళు చెమ్మగిల్లాయ్ పార్వతమ్మకి. తనకొచ్చిన కష్టానికి, ఆదుకోవడానికి తనవాళ్ళున్నారన్న ఆనందం ఒక పక్క, ఇందరున్నా అక్కడ భర్త ఒంటరిగా ప్రాణాలకోసం పోరాడుతున్నాడన్న చింత సమపాళ్ళలో కలిగాయ్ పార్వతమ్మకి.

"ఇప్పుడెలా ఉందత్తయ్యా? మావయ్యగారికి" ఆత్రంగా అడిగింది జయంతి.

'ఈ రోజంతా గడవాలట" దిగులుగా చెప్పింది వనజ.

"ఎప్పుడనగా బయల్దేరారో ఇంటికెళ్ళి స్నానాలవీ చేసి భోంచేసి రండి" అంది శ్యామల.

"వెడతాంలే ఆయన్ని రానీ" అంది దూరంగా డాక్టర్‌తో మాట్లాడుతున్న భర్తవంక చూస్తూ. సీరియస్‌గా మాట్లాడుతోన్న వాళ్ళ ముఖకవళికలని బట్టి భర్త ఆరోగ్యపరిస్థితిని అంచనా వేయడానికి ప్రయత్నిస్తోంది పార్వతమ్మ.

మొదటిసారి పరమేశ్వరంకి హార్ట్‌ఎటాక్ వచ్చినప్పటినుండి కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చింది పార్వతమ్మ, అంత జాగ్రత్తగా ఉన్నా నెలన్నా తిరగకముందే మళ్ళీ అతనికి హార్ట్‌ఎటాక్ రావడంతో బాగా డీలాపడిపోయింది పార్వతమ్మ. అప్పుడు కొడుకులు, కూతుళ్ళు, మనవలు, మనవరాళ్ళూ అంతా వచ్చి వారం రోజులున్నారు. పరమేశ్వరం కాస్త కోలుకుని డిశ్చార్జ్ అయి ఇంటికొచ్చాక మరో రెండ్రోజులుండి వెళ్ళారు. అన్ని రోజులుండిపోవడానికి కాస్త మనసులో వాళ్ళు పీకులాట పడ్డారని కూతురి ద్వారా తెలిసినా ఉద్యోగస్థులు పైవాళ్ళతో మాటలు పడాల్సి వస్తుందని బాధపడటంలో వింతేముందిలే అని సర్దిచెప్పుకొంది. కానీ నెలన్నా తిరక్క ముందే వాళ్ళంతా తిరిగి రావలసి వచ్చింది. ఇటు చూస్తే భర్తఎప్పుడు కోలుకుంటాడో తెలియకుండా ఉంది. అందుకే ఆమెకి చాలా టెన్షన్‌గా ఉంది. శేఖర్ వస్తోంటే ఏం చెబుతాడోనన్నట్లు చూసింది. "అమ్మా నాన్నగారిని ఓ గంటలో జనరల్ వార్డుకు మారుస్తారట.నువ్వు ఇంటికెళ్ళి స్నానం చేసి భోంచేసి కాస్సేపు నడుం వాల్చమ్మా అన్నాడు శేఖర్. వాడిన పూవులా ఉన్న తల్లిని చూస్తూ. ఆకాస్త ఆప్యాయతకే ఆమెకి కళ్ళలో నీళ్ళు చేరాయ్. "ఆయన్ని పూర్తిగా కోలుకోనీరా నా తిండికేమొచ్చె గానీ" అంది పార్వతమ్మ.

"అమ్మా— నువ్వొస్తే గాని మేం వెళ్ళం తిండి తినం— అన్నయ్య ఉంటానంటున్నాడుగా పదమ్మా అంటూ వనజ బలవంతం చేసి తల్లిని తమతో ఇంటికి తీసుకెళ్ళిపోయింది.

వాళ్ళింటికి వెళ్ళేసరికి రెండో కూతురు జలజ, అల్లుడు రాజా వచ్చి ఉన్నారు. తల్లిని చూడగానే పట్టుకుని ఒక్కసారిగా ఏడ్చేసింది జలజ. పార్వతమ్మ వంత కలిపింది.

"ఏయ్ జలజా! ఏంటలా మీ అమ్మనలా గాబరా పెట్టేస్తావ్ ముందా ఏడ్పు ఆపు. ఎలా ఉందండి మావయ్యగారికి" అడిగాడు రాజా, పార్వతమ్మ వైపు తిరిగి.

అల్లుణ్ణి చూస్తూ కొంగు భుజం చుట్టూరా కప్పుకుంటూ "ఫర్వాలేదన్నారు నాయనా! ఆయన లేచి మళ్ళీ మామూలుగా ఎప్పుడు తిరుగుతారో" గద్గదస్వరంతో చెప్పింది పార్వతమ్మ.

"ధైర్యంగా ఉండండి ఎప్పుడూ చీర్రున చీదీ ఎరుగని ఆరోగ్యం ఆయనది.తొందరగా నే కోలుకొంటార్లెండి" అంటూ ధైర్యం చెప్పాడు రాజా.

"పదమ్మా స్నానం చెయ్" అంది వనజ. చీరె నందిస్తూ ఆమె స్నానం చేసి వచ్చేసరికి కంచాలు కడిగి తెచ్చింది. శ్యామల వేడి వేడి అన్నం, పచ్చిపులుసు, పచ్చడి జాడీ రెడీ చేసింది జలజ.

"అయ్యో కూరలేం లేవు. అల్లుడికి కోడిగుడ్లు ఆమ్లెట్ అన్నా వేస్తాను అంటూ కదలబోయింది పార్వతమ్మ.

అత్తగారూ నో ఫార్మాలిటీస్ మా గురించేం వర్రీ కాకండి మరేం ఫర్వాలేదు ఉన్నదాంతో సర్దుకొందాం" అన్నాడు రాజా. ఆశ్చర్యపోయింది పార్వతమ్మ. వచ్చినప్పుడల్లా "అవి చేయించు, ఇవి చేయించు మీ అమ్మగారి చేయి అమృతహస్తం" అంటూ సుష్ఠుగా అన్నీ లాగించే అల్లుడు అంతలా సర్దుకుపోవడం ఆమెకి నిజంగా చాలా రిలీఫ్ ఇచ్చింది.

భోజనాలయ్యాక పిల్లలు ఆటల్లోపడ్డారు. పార్వతమ్మకి మగతగా నిద్రపట్టింది రెండ్రోజుల్నుండీ నిద్రలేకపోవడంతో.

ఆమె లేచేసరికి కూతుళ్ళు,కోడళ్ళు సాయంత్రపు వంట పనిలో ఉన్నారు. అల్లుడూ కొడుకూ మాట్లాడుకుంటున్నారు.మనవలు, మనవరాళ్ళతో ఇల్లంతా సందడిగా ఉంది. ఆమెకా దృశ్యం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఆయనకెప్పుడూ ఇల్లంతా ఇలా పిల్లాపాపల ఆటపాటలతో కళకళలాడాలన్న కోరిక. జలజకి బాబో పాపో పుడితే ఘనంగా బారసాల జరపాలని ఆ ఫంక్షన్‌లో మళ్ళీ అందర్నీ చూడొచ్చని చాలా ఆశపడితే ఇలా జరిగింది అనుకొంది మనసులో భారంగా.

"ఏంటో రాక రాకవచ్చారు మీకు పని తప్పనే లేదు?" అంది వంటింట్లోకి వస్తూ.

"మా ఇంట్లో అయితే మాత్రం మేం చేసుకోమేంటి" అంది వనజ.

సాయంత్రం మూడు గంటలవుతుండగా, పార్వతమ్మ, రాజాలు హాస్పిటల్‌కి బయలుదేరారు.

పరమేశ్వరంగారి పరిస్థితిలో మార్పేమీలేదు. అతనిపక్కనే దిగులుగా కూర్చుంది పార్వతమ్మ.

"బాబూ! శేఖరం నువ్వింటికెళ్ళు" అంది కొడుకుంటే ధైర్యంగా ఉంటుందని మనసులో అన్పిస్తోన్నప్పటికీ.

ఆ మాటకోసమే ఎదురుచూస్తున్నట్లుగా లేచాడు శేఖర్. "పోన్లే— ప్రయాణంలో అలిసిపోయి గూడా ఇంతవరకూ ఇక్కడే ఉన్నాడుగా అనుకుందామె మాతృహృదయం.

తొమ్మిదవుతుండగా కారేజ్ పట్టుకొని వచ్చారు వనజ—జలజలు ప్రక్కనున్న లాన్‌లో ఏదో భోంచేశానన్పించింది పార్వతమ్మ.

"నేనుంటా గానీ, మీరంతా వెళ్లండి" అన్నాడు రాజా.

ఆ మాటలకు తను మనస్ఫూర్తిగా అన్నట్టు తోచలేదు పార్వతమ్మకి అందుకే "వద్దులే నాయనా! జలజ వట్టిమనిషి కూడా కాదు— తొమ్మిదోనెల వచ్చాక, ఏ క్షణమయినా పురుడు రావచ్చు. నువ్వక్కడ ఉంటేనే బావుంటుంది— మీరెళ్లండి— నేను ఉంటాను— ఉండటం అలవాటయిందిగా" అంది స్థిరంగా ఆమె.

మరో పదినిముషాలుండి అంతా వెళ్లిపోయారు.

నిశ్చలంగా పడుకొని ఉన్న భర్తవంక చూస్తోన్న పార్వతమ్మకి అంతా వెళ్లిపోగానే మళ్లీ అధైర్యంతో, గుండె నీరవసాగింది.

పెళ్లయింది మొదలుగా అతన్ని విడిచి ఒక వారమైనా ఎప్పుడూ దూరంగా ఉండలేదు. ఆమె పుట్టిల్లూ అదేకావటంతో కాన్పు కెళ్లినా ఓ రెండ్రోజులుండి వచ్చెయ్యటమే. భర్తే తల్లిని మరిపిస్తూ సేవలు చేసేవాడు. అతని మంచితనం— సర్దుకుపోయేతనంతో, ఆమెకి ఇతరుల అవసరమే కలిగేది కాదు. ఉన్నంతలో ఆడపిల్లలిద్దరికి పెళ్లిళ్లు జర్పించారు. లంచం పెట్టడం మనసుకి విరుద్ధమే అయినా, కొడుకుల భవిష్యత్తు బంగారుమయం కావాలని, పల్లెటూళ్లో ఉన్న ఒక్కగానొక్క ఇల్లు అమ్మి లంచాలిచ్చి దూరప్రాంతాలకు పంపించారు. ఒక్కనాడు వారినుండి ఒక్క పైసా ఆశించలేదు. దసరాకి మనవలకి సెలవులుంటాయని, ప్రతి దసరాపండక్కి అందరినీ పిలిచేవాళ్లు— వారి ముద్దు ముచ్చటలు తీర్చడంలో ఆయన, వచ్చినవారి ప్రతిఒక్కరి ఇష్టాలకనుగుణంగా పిండివంటలు చేయడంలో పార్వతమ్మ రెక్కలు ముక్కలయినా సంతోషంగా, వారికన్నీ అమర్చేవాళ్లు. ఒక్కనాడు కూడా ఎవరిముందూ చేయి సాచకుండా మానేజ్ చేశారాయన. ఖర్మగాలి ఆయనకేమన్నా అయితే... "ఒక్కసారిగా ఉలిక్కిపడింది పార్వతమ్మ". 'ఛీఛీ... ఇదేంటిలా పాపిష్టి తలంపు'. ఆయన కోలుకొంటారు. తప్పక కోలుకుంటారు. నాయనా వెంకటరమణా ఆయన లేచి తిరిగితే, నీ కొండకొచ్చి నా తలనీలాలిచ్చుకొంటాను" అంటూ మనసులో దండం పెట్టుకొని, పమిట చాటునున్న మంగళసూత్రాలు తీసి కళ్లకద్దుకొంది పార్వతమ్మ.

"అమ్మగారూ! మీరు ఇక్కడున్నారేంటి? అయ్యా—అయ్యో అయ్యగారికేమయింది" అన్న మాటలతో ఉలిక్కిపడి తలెత్తి చూసింది పార్వతమ్మ.

ఎదురుగా యాదగిరి. వారాలు చేసుకొని చదివే యాదగిరికి, తమింట్లో ఆశ్రయం కల్పించాడు పరమేశ్వరం— చిన్న చిన్న పనులు చేస్తూ తమ తల్లో నాలుకలా మెలిగిన యాదగిరినిట్టే గుర్తుపట్టిందామె.

"అయ్యో! తల్లీ! ఇంతటి పుణ్యాత్ముడికీ కష్టం ఏంటి? మీకీ వయసులో ఈ బాధలేంటి?" ఏడుస్తూ అడుగుతోన్న యాదగిరిని చూస్తే ఇక




దావూద్ అనే దొంగ పాస్‌పోర్ట్‌కి దరఖాస్తు నింపుతున్నాడు. అందులో 'నువ్వు ఎప్పుడైనా అరెస్టు అయ్యావా?' అని ప్రశ్న ఉంది. దానికి ఎదురుగా 'లేదు' అని రాశాడు. తర్వాత ప్రశ్నగా 'ఎందుకు అవ్వలేదు' అని ఉంటే 'దొరకలేదు కాబట్టి' అని సమాధానం రాశాడు.

మీరు బాయిలర్ల దగ్గర పనిచేస్తారా? లేక నూలు మిల్లులోనా? ఊపిరితిత్తులు ఇంతగా చెడిపోయాయి. ఎక్స్‌రేని చూస్తూ అడిగాడు డాక్టర్.

'కాలుష్య నివారణ శాఖలో'నండీ సమాధానమిచ్చాడు పేషెంట్.

ఆ... అన్నాడు డాక్టర్.



దుంఖః ఆగలేదు.

దుంఖః నుండి తేరుకొన్నాక అడిగింది "అంతా లలాట లిఖితంలే యాదగిరీ! ఏంటి నువ్విలా వచ్చావ్... ఎక్కడుంటున్నావ్— చాలా రోజులకి కన్పించావ్"

"మా బంధువులొకరు హాస్పిటల్‌లో ఉంటే చూసివెడదామని వచ్చాను. అమ్మవారిలా మీరు కన్పించారు. కానీ ఇలా కన్పించారు. ఆనందించాలా, బాధపడాలా తెలీడంలేదు" కళ్లొత్తుకుంటూ చెప్పాడు యాదగిరి.

"అమ్మా! నేను మా నాయనమ్మ దగ్గరికి వెళ్లాక రెండు, మూడుసార్లు వచ్చాను. ఆ తర్వాత కూడా వచ్చాను. కానీ మీకు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లారని తెలిసింది. ఓసారి అక్కడికీ వచ్చాను గానీ మీరూ అయ్యగారు, తిరుపతి వెళ్ల డంతో దర్శనభాగ్యం కాలేదు.

ఇదేంటమ్మా పెద్దబాబుగారు, చిన్నబాబు గారూ రాలేదా మీరీవయసులో నిద్రమానుకొని ఏం ఉండగలరు— నేనుంటాను తమరు పడుకోం డమ్మా" అన్నాడు యాదగిరి.

"శేఖర్ ఇంతవరకూ ఇక్కడే ఉండి వెళ్లా డయ్యా— చిన్నాడికి సెలవు దొరకక రాలేదు. చిన్నకోడలొచ్చింది. అమ్మాయిలూ వచ్చారు. అంతా ఇప్పుడే వెళ్లారు. నీకు మీ ఊళ్లో ఎన్ని పనులున్నాయో— ఏంటో. నేనుంటాలే. నీకెం దుకు శ్రమ" అంది పార్వతమ్మ.

"శ్రమా... ఎంతమాట. ఆనాడు మీరు ఆదరిం చకుండా ఉంటే ఈనాడు నేనిలా ఉండేవాణ్ణా? అమ్మా మీ రుణం నేనెన్ని జన్మలెత్తినా తీర్చుకో లేనమ్మా— కనీసం అయ్యగారికి చిన్నపాటి సేవ లన్నా చేసుకోనీయండమ్మా" అన్నాడు యాద గిరి.

మనస్ఫూర్తిగా, నిజాయితీగా అతనంతగా ప్రాధేయపడుతూంటే పార్వతమ్మ గుండె కరిగి పోయింది. చెమ్మగిల్లిన కనులలో గతం కదలా డింది.

"పాపం... ఈ అబ్బాయికి నా అన్నవాళ్లెవరూ లేరు. వారాలు చేసుకొని చదువుకొంటున్నాడట. ఆ తిప్పలెందుకని మనింట్లోనే ఉండిపొమ్మ న్నాను. ఎలాగూ మన పెద్దాడు—చిన్నాడు వాడే సిన పాతబట్టలుంటాయ్— అవిస్తే కూడూ, గుడ్డా, ఇంత నీడా ఇచ్చినవాళ్లమవుతామ్"



ఇన్‌స్పెక్టర్‌గారూ మీ కానిస్టేబుల్స్‌ని విమా నాశ్రయం దగ్గర మాత్రం బీటు వేయించ కండి.
ఏం? ఏమయింది?!
ఏమయిందని అడుగుతున్నారా? మీ కాని స్టేబుల్ ఒకడు ఏరోడ్రోమ్‌లోకి జొరబడి విమానం చాలా వేగంగా పరుగెడుతోంది మామూలు కట్టమని అడిగాడట.

అంటూ నల్లగా, పీలగా ఉన్న పదేళ్ల యాదగిరిని తీసుకొచ్చాడు పరమేశ్వరం. దీనంగా కన్పిస్తోన్న ఆ కుర్రాడ్ని చూస్తూ కాదన్లేకపోయింది. పార్వ తమ్మ.

ఆ రాత్రి మాత్రం "ఏంటండి ఎవర్నిబడితే వాళ్లని తీసుకొస్తారు మనమేం జమీందార్లమా. పెంచి పోషించాలంటే మాటలా? కుర్రాడు చూస్తే వేరేకులం వాడిలా...అంటూ ఇంకా ఏదో అనబోతున్న ఆమె, "పార్వతీ" అన్న అరుపుతో ఆగిపోయింది.


"ఆ కులం ప్రసక్తి ఏంటి? కొత్తగా? నేనేనా డన్నా వాటిని పట్టించుకొన్నానా? అయినా ఇవన్నీ ఇప్పటివాళ్లు వాళ్ల స్వార్థాని కనుగు ణంగా సృష్టించుకొన్నవి. ఇక వాడి పోషణం టావా? "పరులకింత పెట్టినదే— పరలోకంలో నీ పెట్టుబడి" అన్నదాన్ని వినలేదా? మన కాలూ— చెయ్యీ సవ్యంగా ఆడినపుడే. ఇంతో అంతో సాయం చేయాలి" అన్నాడు పరమేశ్వరం.

అలా ఇంట్లో చేరిన యాదగిరి, ఏడాది తిరక్క ముందే వాళ్లందరి తల్లో నాలుకలా, ఇంటి మెంబ ర్‌లా మారిపోయాడు.

ఇంటర్మీడియట్ పాస్ కాగానే "అయ్యగారూ! ఇన్నాళ్లూ నాకెంతో ఖర్చు చేశారు. ఇక నాకే దన్నా పని చూడండి. ఇంకా మీమీద నా బరువు మోపడానికి సిగ్గేస్తోంది" అన్నాడు.

"అదేంట్రా అలా పరాయిగా మాట్లాడతావ్. నీకేం పుస్తకాలు కొంటున్నానా! ఏమన్నానా కట్టేది ఫీజొక్కటేగా! చిన్నబాబు డిగ్రీ పుస్తకాలు న్నాయెలాగూ... డిగ్రీ కంప్లీట్ చేస్తేగాని ఏం జాబ్ దొరుకుతాయిరా " అంటూ డిగ్రీలో చేర్పిం చాడు. డిగ్రీ పరీక్షలు జరుగుతుండగా, యాదగిరి

వంశీ, సురేష్ తెల్లవారుజామున బస్టాండుకి చేరు కున్నారు. బస్టాండ్ అంతా నిర్మానుష్యంగా ఉంది. వంశీ మురళితో అన్నాడు 'ఓ బస్‌ని దొంగి లించుకుని మన ఊరు వెళదాం. బస్‌కి కారులా లాక్‌సిస్టం ఉండదు'
సురేష్ బస్సుల మీద ఉన్న పేర్లు చదివి పెదవి విరిచాడు. 'లాభం లేదు. మన ఊరు వెళ్లే బస్సు ఇక్కడలేదు.'



ఊరినుండి ఒక మనిషి వచ్చాడు. యాదగిరి నాన్నమ్మ బతికే ఉందని, కొడుకు ప్రవర్తన మూలంగా వాళ్ళని వదులుకొన్నా— ఆఖరి దశలో మనవడి కోసం తపిస్తోందని, యాదగిరిని పంపించమనీ ప్రాధేయపడ్డాడు. "నాకు అయ్య గారు, అమ్మగారు తప్ప ఎవరూ లేరు. ఉన్నా నాకనవసరం" అంటూ జవాబిచ్చాడు యాద గిరి.

"పశ్చాత్తాపంతో— చావుబతుకుల మధ్య కొట్టుకుమిట్టుకులాడుతున్న మీ నాన్నమ్మ ఆఖరి కోరిక తీర్చడం నీ ధర్మం" అంటూ యాదగిరి నక్కడికి పంపించాడు పరమేశ్వరం.

ఆ తర్వాత నాలుగైదుసార్లు, మా పొలంలోవి అంటూ పప్పుధాన్యాలవీ పట్టుకొచ్చి, అందర్నీ చూసివెళ్ళాడు. తర్వాత్తర్వాత తమ ట్రాన్స్‌ఫ ర్‌ల మూలంగా యాదగిరి తమని కలిసే అవకా శమే రాలేదు.

ఆమె ఆలోచన్ల నుండి తేరుకొనేసరికి, యాద గిరి బెడ్‌పాన్ పెడుతూ కన్పించాడు. "అమ్మ గారూ— మీరలా పక్క మంచం మీద ఒరగండి. నేను చూసుకొంటానయ్యగారిని. మా ఊరి మని షితో కబురు పంపించాన్లెండి. నేను రావడం ఆల స్యమవుతుందని— మా వాళ్ళేం కంగారు పడ రిక" అన్నాడు.

ఈలోగా వచ్చిన శేఖరం యాదగిరిని చూస్తూనే ఆశ్చర్యపోయాడు. "బాబూ— మీరూ ఈరోజే వచ్చారటగా ప్రయాణంలో అలసి ఉంటారు. ఇంటికెళ్ళండి— నాన్నగార్ని నేను చూసుకొంటాను" అని యాదగిరి అంటే చాలా రిలీఫ్‌గా ఫీలయ్యాడు శేఖరం.

మరో రెండు రోజులు గడిచినా పరమేశ్వరం పరిస్థితిలో ఏ మార్పులేదు. పార్వతమ్మకీ నిద్ర సరిగా లేక నీరసించసాగింది.

"అమ్మగారూ— ఈ దోమలతో— మందుల వాసనతో మీకు సరిగ్గా నిద్ర ఉండటం లేదు. ఈ రోజు ఇంటికెళ్ళి పడుకోండి" అని యాదగిరి ఒక్కలా చెప్పడంతో ఆ రోజు ఇంటికెళ్ళింది పార్వతమ్మ.

ఇల్లంతా సర్దుకొని వంటచేసి పిల్లలందరికి వడ్డించింది. కాస్సేపు పిచ్చాపాటి అయ్యాక, చీకటి పడడంతో నిద్రకొరిగారంతా.

కరెంట్ పోవడంతో సడెన్‌గా మెలకువ వచ్చింది పార్వతమ్మకి. వేసవి కావడంతో అంతా

డాబామీదే పడుకొంటున్నారు. ఇంట్లో పార్వతమ్మ, చిన్నపిల్లలు మాత్రమే పడుకొన్నారు. డాబాపైకి వెడితే చల్లగాలి తగుల్తుందన్న ఉద్దేశంతో మెల్లిగా మెట్లెక్కసాగింది పార్వతమ్మ. పైనుండి వారి మాటలు విన్పిస్తూ ఉండటం. అందులోనూ తమ ప్రస్తావన రావడంతో ఆగిపోయింది. అర్ధరాత్రి మూలంగా వాళ్ళు చిన్నగా మాట్లాడుకొంటున్నా స్పష్టంగా విన్పించసాగాయ్.

"అసలే మీ బావగారి ఆఫీస్‌లో ఇన్‌స్పెక్షన్‌ట. ఈసారి ప్రమోషన్ ఖాయం అనుకొంటుంటే ఇలా సెలవుమీద సెలవులు పెట్టాల్సివస్తోంది. ఆయన పాపం కక్కలేకుండా, మింగలేకుండా ఉన్నారు. అటు ప్రమోషన్ పోతుందేమోనని భయం, ఇటుచూస్తే ఖర్చు మీద ఖర్చు" అంది జయంతి.

"ఆ యాదగిరి దగ్గరుండబట్టి సరిపోయింది. లేకుంటే జాగరణే అయ్యేది. వెళ్ళిపోదామా అంటే ఎటూ తేలేటట్టులేదు ప్చ్" అన్నాడు శేఖరం.

"పోయినసారి వారం రోజులు లీవ్ పెట్టివచ్చానా. ఆ లీవ్‌ల డబ్బులన్నీ జీతంలో కట్‌చేశారు. మీవన్నా గవర్నమెంట్ ఉద్యోగాలు, ఇదుగో నాలాంటి ప్రైవేట్ జాబ్ చేసేవారికీ పాట్లు కూడా... మీ తమ్ముడికా లీవ్ దొరకదు, నాకు దొరికినా చేతికి డబ్బు అందకుండా ఇలా.. అనుకోవద్దుగానీ మావగారి పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. మళ్ళీ ఏవన్నా అయితే రాకా తప్పదు. ఇంకో పది, పదిహేను రోజులుండక తప్పదు. పిల్లాడికి జ్వరమున్నా వదిలివచ్చానా — అటూ ప్రాణం కొట్టుకొంటోంది" అంటోంది శ్యామల.

"నాదీ నీ సమస్యే వదినా. మా బాస్ లీవ్ ఇవ్వాలంటే గింజుకుచస్తాడు. వెళ్ళాక మళ్ళీ ఆ పనంతా రోజుకో గంట చొప్పున అధికంగా ఉండి చెయ్యకా తప్పదు. ఇక్కడికి రావడం ఏమోగానీ వెళ్ళాక నెలపాటూ ఈ తిప్పలు తప్పవు. ఏదీ



చంటాడు అడిగింది ఇవ్వకూడదటండీ... వాడినెందుకు అలా ఏడిపిస్తారు! వంటింట్లో నుంచి పొలికేక పెట్టి అడిగింది పద్మ భర్తని. నువ్వు వంటింట్లో, నేను ఇక్కడా ఉంటే వాడు అడిగింది ఎలా ఇవ్వడం? వాడు ఆడుకోవడానికి చెల్లాయి కావాలంటున్నాడు.

తేలేటట్టు లేదు. వెడతానంటే అమ్మ ఏమనుకొంటుందో" వనజ తన గోడు వెళ్ళబోసుకొంటుంది.

"నాకూ లీవ్‌ల సమస్యే. పైగా మీ చెల్లి డెలివరీ అయితే బావుండిపోయేది. ఇప్పుడీ ప్రయాణాల ఖర్చులేగాక ఆ డెలివరీ ఖర్చు నానెత్తిన పడేటట్టుంది. ఏంటో ఈ రాకపోకలతో తెగ అవస్థగా ఉంది. ఏదో ఒకటి తేలిపోతే బావుండేది" అంటున్నాడు కిరణ్.

వాళ్ళ మాటలన్నీ ఈటెల్లా గుచ్చుకొంటుంటే పార్వతమ్మ విలవిలలాడిపోయింది.

వీళ్ళర్థంలో 'ఏదో ఒకటి తేలిపోవడం' అంటే అర్థం ఏంటో సుస్పష్టంగా ఆమె కర్థం అయింది. అల్లుడు, కోడళ్ళు అంటే ఏదో పరాయమ్మ గన్న బిడ్డలు. కానీ తమ కడుపున పుట్టిన పిల్లలే పరోక్షంగా తండ్రి చావు కోరుకుంటున్నారేంటి. కేవలం వచ్చినందుకే ఇంత బాధ. ఆయనకి నయాపైసంత సేవ చేసిందుందా ఏమన్నానా?

వీళ్ళిప్పుడు రెక్కలొచ్చిన పక్షులు. తమ అవసరం ఏముందని? వాళ్ళ దృష్టిలో వారి అభివృద్ధికి ఆటంకం కల్గించే కంటకాల్లా అయిపోయాం.

అందుకే చకచకా పైకి వచ్చి స్పష్టంగా చెప్పసాగింది.

"మీలాంటి కొడుకుల్ని, కూతుళ్ళని కన్నందుకు సిగ్గుపడుతున్నాను. మామూలుగా మీ అందరికీ ఇంత అసౌకర్యం కల్గినందుకు మమ్మల్ని క్షమించి, తక్షణం ఎవరిళ్ళకు వారు వెళ్ళిపొండి"

ఓ క్షణం పాటు నివ్వెరపోయారంతా "పెద్ద పొరుషంగా పొమ్మంటున్నావ్‌గానీ నాన్నకేదన్నా అయితే ఎవరొచ్చి చేస్తారనుకొంటున్నావ్" నిష్ఠూరంగా అన్నాడు శేఖరం.

"మీరు మనస్సులో ఇంతింత బాధపడ్తూ వచ్చి తలకొరివి పెట్టినా ఆయన ఆత్మకి శాంతి ఉండదు లేరా. ఒకప్పుడు మీ నాన్న యాదగిరిని ఇంటికి తెస్తే మీ కడుపుల కింత తక్కువవుతుందని, వాడికి చాలీచాలని తిండిపెట్టానురా. కానీ నేను విదిలించిన ఆ నాల్గు మెతుకులు కతికినందుకు ఆ యాదగిరి భార్యనైన నాకన్నా, కడుపున పుట్టిన పిల్లల కన్నా మిన్నగా 'కుడిచెయ్యి— ఎడమచెయ్యన్న' తేడాలేకుండా నానా సేవలు చేస్తున్నాడ్రా. వాడి చేత్తో తలకొరివి పెట్టిస్తారా. తనని దైవంలా కొలిచే యాదగిరి పెట్టిన పిండమే ఆయనకు ప్రీతిపాత్రమవుతుందిరా. మమతలు లేని మనుషులలోనా 'ఎవరికి ఎవరు తండ్రి— తనయుడు ఎవరో' అని అందుకే రాశారేమో... మీరసలు ఎంతసేపు ఆయన దగ్గర ఉన్నారనిరా వాసనంటూ ముక్కుమూసుకొన్నారు. ఆ యాదగిరి కించిత్తు బాధపడకుండా 'కన్నబిడ్డకు తల్లి చేసినట్లు' చేస్తున్నాడురా. ఎంత డబ్బు ఖర్చు అయినా దిగులు పడొద్దు, నేనున్నానమ్మా అంటూ ధైర్యం చెబుతున్నాడురా. మీరంతా మీకు కల్గబోయే నష్టాల గురించి తప్ప నిజాయితీగా తండ్రి ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్నారా? అటు తండ్రి గురించి గానీ, ఇటు నాగురించిగానీ మీకెవరికీ దిగుల్లేదు. ఏది ఎలా జరిగినా యాదగిరి అండ ఉంది. ఇక నా సంగతంటారా— నాకున్న ఆస్తిని 'హోం ఫర్ ఏజ్‌డ్'కి రాసేసి, అక్కడే నా శేషజీవితం గడిపేస్తాను. ఏ ఒక్కరికీ నేను భారం కాదలుచుకోలేదు. మీరంతా మీమీ ఇళ్ళకు వెళ్ళిపోవచ్చు" అని చెప్పేసి చకచకా మెట్లు దిగి వెళ్ళిపోయింది పార్వతమ్మ.

అంతా శిలాప్రతిమల్లా నిల్చుండిపోయారు.

★

ఫలానా తప్పుకి నైతిక బాధ్యత వహించి మీరు సీటు దిగిపోవాలని ప్రతిపక్షాల వాళ్లు గోల చేస్తున్నారు సార్! చెప్పాడు పి.ఎ. మంత్రితో.
అలాగే దిగిపోయి ... మా ఆవిణ్ణి కూర్చోబెడ్తా తక్కున చెప్పాడు మంత్రి.

